


EVENING EDITION

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

4PM
www.suryaa.com
బుధవారం
06 నవంబర్ 2024
పేజీలు: 02

## అమెరికా ప్రెసిడెంట్ గెలుపు దిశగా డొనాల్డ్ ట్రంప్

# ట్రంప్@267, హారిస్@224



అమెరికా అధ్యక్ష ఎన్నికల ఫలితాలు వెలువడుతున్నాయి. ఈ ఫలితాల్లో రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ మ్యాజిక్ ఫిగర్‌కు మరింత చేరువయ్యారు. అధికారం చేజిక్కించుకోవడానికి కీలకమైన స్వింగ్ రాష్ట్రాల్లోని జార్జియా, నార్త్ కరోలినా రాష్ట్రాలను ఆయన సొంతం చేసుకున్నారు. దీంతో పాటు మరో ఐదు స్వింగ్ స్టేట్స్‌లో ఆధిక్యంలో కొనసాగుతున్నారు. అటు డెమొక్రటిక్ పార్టీ అభ్యర్థి కమలా హారిస్ కూడా గట్టిగానే పోటీనిస్తున్నారు. ఇప్పటివరకు వెలువడిన ఫలితాల ప్రకారం.. ట్రంప్ 267 ఎలక్టోరల్ ఓట్లతో ఆధిక్యంలో కొనసాగుతున్నారు. ప్రస్తుతం ఆయన జార్జియా, కాన్సస్, అయోవా, మోంటానా, యుటా, నార్త్ డకోటా, వయోమింగ్, సౌత్ డకోటా, నెబ్రాస్కా, ఓక్లహోమా, టెక్సాస్, ఆర్కాన్సాస్, లూసియానా, ఇండియానా, కెంటకీ, టెన్నెసీ, మిస్సోరి, మిసిసిపి, ఒహాయో, వెస్ట్ వర్జీనియా, అలబామా, సౌత్ కరోలినా, ఫ్లోరిడా, ఐడహో, నార్త్ కరోలినా రాష్ట్రాలను సొంతం చేసుకున్నారు. ఇక, అమెరికా ఎన్నికల ఫలితాల్లో డెమొక్రటిక్ పార్టీ అభ్యర్థి కమలా హారిస్ 224 ఎలక్టోరల్ సీట్లను కైవసం చేసుకున్నారు. కాలిఫోర్నియా, ఓరెగన్, వాషింగ్టన్, న్యూ మెక్సికో, వర్జీనియా, ఇల్లినోయీ, న్యూజెర్సీ, మేరీల్యాండ్, వెర్మాంట్, న్యూయార్క్, కనెక్టికట్, డెలవేర్, మసాచుసెట్స్, రోడ్ ఐల్యాండ్, కొలరాడో, హవాయి, న్యూహ్యాంప్‌షైర్ డిస్ట్రిక్ట్ ఆఫ్ కొలంబియాను సొంతం చేసుకున్నారు. అత్యంత కీలకమైన స్వింగ్ స్టేట్ జార్జియా రిపబ్లికన్ల వశమైంది. నార్త్ కరోలినా కూడా ట్రంప్ సొంతమైంది. 2020 ఎన్నికల్లో ఈ రాష్ట్రం డెమొక్రట్లకు 16 ఎలక్టోరల్ ఓట్లను తీసుకొచ్చింది. అటు పెన్సిల్వేనియా (19 ఓట్లు)లో తొలుత హారిస్ జోరు కనబడగా.. ప్రస్తుతం ట్రంప్ ఆధిక్యంలో కొనసాగుతున్నారు. మిగతా స్వింగ్ స్టేట్స్ నెవడా, మిషిగన్, ఆరిజోనా, విస్కాన్సిన్‌లోనూ ముందంజలో దూసుకెళ్తున్నారు.

### వర్జీనియాలో సుహాస్ సుబ్రహ్మణ్యం విజయం

అమెరికా అధ్యక్ష ఎన్నికల ఫలితాలు వెలువడుతున్నాయి. భారత సంతతికి చెందిన సుహాస్ సుబ్రహ్మణ్యం హౌస్ ఆఫ్ రిప్రజెంటేటివ్స్‌లో విజయం సాధించారు. వర్జీనియా 10వ కాంగ్రెషనల్ డిస్ట్రిక్ట్ నుంచి ఆయన డెమొక్రటిక్ పార్టీ తరఫున గెలుపొందారు. గతంలో అమెరికా మాజీ అధ్యక్షుడు ఒబామా హయాంలో టెక్ పాలసీ అడ్వైజర్‌గా సుబ్రహ్మణ్యం పనిచేశారు. 2020లో రాజకీయ జీవితాన్ని ప్రారంభించారు. వర్జీనియా సెనెట్‌కు ఎన్నికయ్యారు. ఇక భారత సంతతికి చెందిన మరో నేత రాజా కృష్ణమూర్తి హౌస్ ఆఫ్ రిప్రజెంటేటివ్స్‌లో విజయం సాధించారు. ఇల్లినోయీ 8వ కాంగ్రెషనల్ డిస్ట్రిక్ట్ నుంచి ఆయన డెమొక్రటిక్ పార్టీ తరఫున పోటీ చేసి గెలుపొందారు. రిపబ్లికన్ పార్టీకి చెందిన ప్రత్యర్థి మార్క్ రిక్‌ను దాదాపు 30 వేలకు పైగా ఓట్ల తేడాతో ఓడించారు. 2016లో తొలిసారి ఆయన అక్కడినుంచి ప్రతినిధుల సభకు వెళ్లారు. సెలక్ట్ కమిటీ ఆన్ చైనీస్ కమ్యూనిస్టు పార్టీలో సభ్యుడిగా పని చేశారు.

### ట్రంప్ వైపు యువ ఓటర్ల మొగ్గు..!

అమెరికా ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ వైపు యువ ఓటర్లు ఎక్కువగా మొగ్గినట్లు తెలుస్తోంది. అసోసియేటెడ్ ప్రెస్ ఓట్ కాస్ట్‌లో ఈవిషయం వెల్లడైంది. ఈసారి ట్రంప్-హారిస్ పోరు కూడా 2020 ఎన్నికలను తలపిస్తోంది. నాటితో పోలిస్తే చాలా డెమోగ్రఫిక్ గ్రూపులు ఈసారి ట్రంప్ పక్షం వహించినట్లు దీనిలో తేలింది. వీరిలో ముఖ్యంగా యువ ఓటర్లే ఉన్నట్లు అంచనా వేసింది. 30ఏళ్ల లోపు వారిలో గతంలో పదింట ముగ్గురు మాత్రమే ట్రంప్‌నకు మద్దతుగా ఉండగా.. ఈసారి ఆ సంఖ్య పదింట నలుగురికి చేరింది. 2020 ఎన్నికల్లో 18-21 మధ్య ఉన్నవారు అత్యధికంగా పాల్గొన్నారు. ఈ వయస్కుల్లో 50 శాతం మంది పోలింగ్ కేంద్రాల వద్ద నాడు బారులు తీరి ఓట్లేశారు. ప్రస్తుతం అమెరికాలో జనరేషన్ జీ ఓటర్లు దాదాపు 4.1 కోట్ల మంది ఉన్నట్లు టఫ్ట్స్ యూనివర్సిటీ అంచనా వేసింది.

### 'ఉత్తరప్రదేశ్'లో గెలిస్తేనే అమెరికా ఆధ్యక్ష పదవి?

భారతదేశంలో లోక్‌సభ ఎన్నికలు జరిగినప్పుడల్లా అందరి దృష్టి ఉత్తరప్రదేశ్‌వైపు మళ్లుతుంది. దీనికి కారణం మన దేశంలో అత్యధికంగా లోక్‌సభ సీట్లు(80) ఈ రాష్ట్రంలోనే ఉన్నాయి. దీంతో ఈ రాష్ట్రంలో మెరుగైన పరితీరు కనబరిస్తే కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు మార్గం సులభమవుతుంది. మన ఉత్తరప్రదేశ్ మాదిరిగానే అమెరికాలోనూ అలాంటి ఒక రాష్ట్రం ఉంది. అక్కడున్న సీట్ల సంఖ్య ఆధారంగా దీనిని మన ఉత్తర ప్రదేశ్‌తో పోల్చవచ్చు. అదే కాలిఫోర్నియా రాష్ట్రం. ఇక్కడ గరిష్టంగా 54 ఎలక్ట్రోరల్ కాలేజీలున్నాయి. ఇక్కడే ట్రంప్ పార్టీ గెలుస్తుందా? లేదా కమలా హారిస్ గెలుస్తారా అనేది తేలిపోతుంది. అమెరికాలోని ఈ ఉత్తరప్రదేశ్‌లో ఏ పార్టీ సత్తా చాటుతుందో ఆ పార్టీకి చెందిన అభ్యర్థి అధ్యక్షుడయ్యే అవకాశాలు మెండుగా ఉంటాయి. అమెరికాలో ఏడు స్వింగ్ రాష్ట్రాలు ఉన్నాయి. ఇక్కడి ఓటర్లు ఎవరికి మొగ్గు చూపుతారనేది స్పషంగా ఎవరూ అంచనా వేయలేరు. ఈ జాబితాలో పెన్సెల్వేనియా, మిచిగాన్, విస్కాన్సిన్, జార్జియా, నెవాడా, అరిజోనా, నార్త్ కరోలినా ఉన్నాయి. ఎన్నికల ఫలితాల్లో రిపబ్లికన్ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ ప్రస్తుతానికి ఆధిక్యంలో ఉన్నారు.



### నాన్న గెలవకపోతే దేశం వదిలి వెళ్లిపోతా

అమెరికా ఎన్నికల కౌంటింగ్ జరుగుతున్న వేళ డొనాల్డ్ ట్రంప్ కుమారుడు ట్రంప్ జూనియర్ కీలక వ్యాఖ్యలు చేశారు. లైవ్ సెషన్‌లో ఓ నెటిజన్ అడిగిన ప్రశ్నకు ఆయన ఫలితాల ప్రకటన తర్వాత తన ప్రణాళిక ఎలా ఉంటుందో వెల్లడించారు. ఒకవేళ తన తండ్రి గెలవకపోతే డెమొక్రట్ల పనితీరు ఎలా ఉంటుందో తెలుసు కాబట్టి నేను వేరే దేశానికి వెళ్లిపోతానని చెప్పుకొచ్చారు. కాగా, ప్రస్తుతం ట్రంప్ 188 ఓట్లతో గెలుపు దిశగా దూసుకెళ్తున్నారు.

### ఓటర్లను ప్రభావితం చేస్తున్న 5 అంశాలివే..

అమెరికా ఎన్నికల్లో ఓటర్లను ప్రభావితం చేస్తున్న 5 ప్రధాన అంశాలను 'ఎడిసన్ రీసెర్చ్' తొలి ఎర్లీ ఎగ్జిట్ పోల్ సర్వేలో వెల్లడించింది. 35% మందిని 'ప్రజాస్వామ్యం', 31% మంది 'ఎకానమీ', 14% మంది 'అబార్షన్' అంశం, 11% మంది 'వలస విధానం', 4% మందిని 'విదేశీ పాలసీ' ప్రభావితం చేశాయి. ప్రజాస్వామ్యం, అబార్షన్ అంశాలు కమలకు, ఎకానమీ, వలస విధానం ట్రంప్‌నకు కలిసొస్తున్నట్లు సర్వేలో తేలింది.

### వాళ్లు గెలిస్తే మమ్మల్ని జైల్లో పెడతారు: ట్రంప్ లాయర్

అమెరికాలో పోలింగ్ వేళ రిపబ్లికన్ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ లాయర్ రూడీ గిలానీ కీలక వ్యాఖ్యలు చేశారు. 'డెమొక్రాట్లు మోసం చేయడంలో సమర్థులు. ఒకవేళ వాళ్లు గెలిస్తే నన్ను, ట్రంప్‌ను జీవితాంతం జైల్లో వేస్తారు. ఈ ఎన్నికల్లో రిపబ్లికన్ల విజయానికి చేయాల్సిందంతా చేశాను. నా దేశం కోసం పనిచేశాను' అని ఆయన అన్నారు. కాగా న్యూయార్క్ మేయర్‌గా పనిచేసిన గిలానీ ట్రంప్ కేసులు వాదించి పాపులర్ అయ్యారు.

### ఎక్స్ కేంద్రంగా నకిలీ సమాచార వ్యాప్తి

అమెరికా ఎన్నికలపై ఎలాన్ మస్క్ చేసిన నకిలీ, తప్పుడు సమాచార ట్వీట్లకు ఎక్స్‌లో ఈ ఏడాది 2 బిలియన్ల వ్యూస్ వచ్చినట్లు సెంటర్ ఫర్ కౌంటరింగ్ డిజిటల్ హేట్ అధ్యయనంలో తేలింది. కీలక రాష్ట్రాల్లో తప్పుడు సమాచార వ్యాప్తికి ఎక్స్ కేంద్ర బిందువుగా పని చేసిందని ఆరోపించింది. మస్క్‌కు భారీ సంఖ్యలో ఉన్న ఫాలోవర్స్ వల్ల ఇది పెద్ద ఎత్తున ఇతరుల్ని ప్రభావితం చేయడానికి వీలు కల్పించిందని ఓ ప్రొఫెసర్ తెలిపారు.

## ఢిల్లీలో కొనసాగుతున్న వాయు కాలుష్యం..

# 358గా ఏక్యూఐ నమోదు



దేశ రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం కొనసాగుతోంది. రోజురోజుకూ కాలుష్యం తీవ్రమవుతోంది. కాలుష్యం కారణంగా ఢిల్లీ వాసులు తీవ్ర ఇబ్బందులుపడుతున్నారు. ఓ వైపు వాయు కాలుష్యంతో ఊపిరితీసుకోవడం ఇబ్బందికరంగా మారగా.. మరో వైపు నీటి కాలుష్యంతోనూ సతమతమవుతున్నారు. యయునా నదిలో కాలుష్య స్థాయి విపరీతంగా ఉన్నది.కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి ప్రకారం.. దేశ రాజధాని నగరంలో బుధవారం ఉదయం 8 గంటల సమయంలో గాలి నాణ్యత సూచి 358గా నమోదైంది. అలీపూర్‌లో ఏక్యూఐ 372గా, బావన ప్రాంతంలో 412, ద్వారకా సెక్టార్ 8లో 355, ముంద్కాలో 419, నజాఫ్‌గఢ్ ప్రాంతంలో 354, న్యూ మోతి భాగ్‌లో 381, రోహిణిలో 401, పంజాబి బాగ్‌లో 388, ఆర్కేపురంలో 373గా ఏక్యూఐ నమోదైంది. ఆయా ప్రాంతాల్లో గాలి నాణ్యత సూచీ అధ్వాన స్థితిలో ఉన్నట్లు పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ పేర్కొంది. కాలుష్యం నేపథ్యంలో విజిబులిటీ సైతం తగ్గింది. పలు ప్రాంతాల్లో దట్టమైన పొగమంచు కమ్మేసింది. వివేక్ విహార్, ఆనంద్ విహార్, ఇండియా గేట్ తదితర ప్రాంతాల్లో 500 మీటర్ల వరకు దృశ్యమానత తగ్గింది. పెరుగుతున్న కాలుష్యంతో ప్రజల కళ్లల్లో మంటలు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులుపడుతున్నారు. ఈ క్రమంలో వైద్య నిపుణులు హెచ్చరికలు చేస్తున్నారు. గర్భిణులు, చిన్నపిల్లలు, వృద్ధులు, శ్వాసకోశ వ్యాధులతో బాధపడుతున్న వారు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. అత్యవసరమైతే తప్ప బయటకు రావొద్దని సూచిస్తున్నారు. ఇంట్లోనే ఉండి యోగా, ప్రాణాయామం చేయాలని సూచిస్తున్నారు. ఢిల్లీలో వాయుకాలుష్యం పెరుగుతోందని ఢిల్లీ ప్రభుత్వ పర్యావరణ శాఖ మంత్రి గోపాల్ రాయ్ పేర్కొన్నారు. కాలుష్యాన్ని తగ్గించడంపై ప్రభుత్వం దృష్టి సారిస్తోందన్నారు. కాలుష్య స్థాయిని తగ్గించేందుకు సంబంధిత ఏజెన్సీలన్నీ చురుగ్గా పని చేస్తున్నాయని.. కాలుష్యం పెరుగుతున్న నేపథ్యంలో శీతాకాల కార్యాచరణ ప్రణాళిక కింద వివిధ శాఖలు, ఏజెన్సీలు చేస్తున్న పనులను మంగళవారం సమీక్షించనున్నట్లు గోపాల్ రాయ్ పేర్కొన్నారు. ఇందులో అవసరాన్ని బట్టి తగిన చర్యలు తీసుకునేలా కార్యాచరణ ప్రణాళిక రూపొందించనున్నారు.

### జెడ్డాలో ఐపీఎల్ మెగా వేలం



ఐపీఎల్-2024 మెగావేలానికి వేదిక, తేదీలు ఖరారయ్యాయి. జెడ్డా(సౌదీ అరేబియా) వేదికగా ఈనెల 24, 25 తేదీల్లో జరిగే ఐపీఎలో వేలంలో మొత్తం 1574 మంది ప్లేయర్లు తమ అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు. ఇందులో 1165 భారత క్రికెటర్లు ఉన్నారని బీసీసీఐ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొంది. విభాగాల వారీగా చూస్తే..320 మంది క్యాప్‌డ్ ప్లేయర్లు, 1,224 అన్‌క్యాప్డ్ ప్లేయర్లు, అసోసియేట్ దేశాల నుంచి 30 మంది ప్లేయర్లు ఉన్నారు. మరోవైపు భారత్ నుంచి 48 మంది క్యాప్‌డ్ ప్లేయర్లు, 965 మంది అన్‌క్యాప్డ్ ప్లేయర్లు వేలంలోకి వస్తున్నారు. సోమవారం ఐపీఎల్ వేలంలో రిజిస్ట్రేషన్‌కు ఆఖరు కాగా, 409 మంది విదేశీ ప్లేయర్లు వేలంలో ఎంత ధర పలుకుతారన్నది ఆసక్తికరంగా మారింది. ఒక్కో ఫ్రాంచైజీ గరిష్టంగా 25 మందితో జట్టును ఏర్పాటు చేసుకోవచ్చు. ఇందులో ఇప్పటికే ఎంపిక చేసుకున్న రిటైన్ ప్లేయర్లతో కలిపి. మొత్తంగా వేలంలో 204 స్థానాల కోసం ప్లేయర్లు పోటీపడనున్నారు. ఈసారి రాహుల్, అయ్యర్, పంత్ లాంటి స్టార్ క్రికెటర్లు వేలంలో తమ లక్‌ను పరీక్షించుకోనున్నారు. ఇదిలా ఉంటే భారత్, ఆస్ట్రేలియా మధ్య తొలి టెస్టు జరుగుతున్న సమయంలోనే ఈ వేలం జరగనుంది.




### అఫీషియల్.. రెండు పార్టులుగా బాలీవుడ్ 'రామాయణం'

బాలీవుడ్ మోస్ట్ ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్ రామాయణం సినిమాకు సంబంధించి బిగ్ అప్‌డేట్ వచ్చింది. తాజాగా ఈ సినిమా విడుదల తేదీకి సంబంధించి బిగ్ అనౌన్స్‌మెంట్‌ను ఇచ్చారు మేకర్స్. ఈ సినిమాను రెండు పార్టులుగా తీసుకురాబోతునట్లు ఫస్ట్ పార్ట్‌ను దీపావళి కానుకగా 2026లో అలాగే రెండో పార్టును దీపావళి కానుకగా 2027లో తీసుకురాబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ సందర్భంగా పోస్టర్‌ను విడుదల చేసింది. భారతీయ ఇతిహాసం ఆధారంగా రానున్న ఈ సినిమాకు దంగల్ ఫేమ్ నితేష్ తివారీ దర్శకత్వం వహిస్తుండగా.. రణబీర్ కపూర్ రాముడిగా, సాయి పల్లవి సీతగా, శాండల్‌వుడ్ స్టార్ యష్ రావణుడిగా నటించనున్నట్లు తెలుస్తుంది.

సూర్య
www.suryaa.com
EVENING EDITION 4PM



# అహ్మదాబాద్‌లో ఒలింపిక్స్

## 2036 విశ్వక్రీడల నిర్వహణ రేసులో భారత్




ఒలింపిక్స్..ప్రపంచ దేశాలన్నీ ఒక్క చోట చేరి జరుపుకునే అతిపెద్ద క్రీడాపండుగ. సుదీర్ఘ కాలంగా క్రీడాభిమానులను అలరిస్తూ వస్తున్న ఒలింపిక్స్‌కు ఇప్పటి వరకు భారత్ ఆతిథ్యమివ్వలేకపోయింది. విశ్వక్రీడల్లో మన పతక ప్రదర్శన అంతంత మాత్రమైనప్పటికీ ఆతిథ్యంలోనూ మనకు ఇన్నేండ్లు నిరాశే ఎదురైంది. మన దేశంలో విశ్వక్రీడలను ప్రత్యక్షంగా వీక్షించాలన్న భారతీయుల కల సాకారమయ్యేందుకు కీలక అడుగు ముందుకు పడింది. విశ్వక్రీడల ఆతిథ్యానికి తాము సిద్ధంగా ఉన్నట్లు భారత ఒలింపిక్ సంఘం(ఐవోఏ) లెటర్ ఆఫ్ ఇంటెంట్‌ను ఐవోసీకి పంపించింది. ఇన్ని రోజులు ఒలింపిక్స్ నిర్వహణ కోసం ఐవోసీతో చర్చలు జరుపుతూ వచ్చిన ఐవోఏ తాజాగా ఫ్యూచర్ హోస్ట్ కమిషన్‌కు లేఖ పంపింది. అయితే అక్టోబర్ 1వ తేదీనే ఇది పంపినట్లు ఐవోఏ అధికారిక వర్గాలు పేర్కొన్నాయి. దీనికి బలం చేకూరుస్తూ ఐవోఏ అధ్యక్షురాలు పీటీ ఉషా.. వీడియో ద్వారా అధికారికంగా ప్రకటించారు. ఒలింపిక్స్ నిర్వహణ ద్వారా దేశంలో ఆర్థిక, సామాజిక అభివృద్ధికి దోహదపడుతుందని ఆమె పేర్కొన్నారు. విశ్వక్రీడల ఆతిథ్యం గురించి గతేడాది అహ్మదాబాద్‌లో జరిగిన ఐవోసీ సమావేశంలో తొలిసారి ప్రధాని నరేంద్రమోదీ ఆసక్తి కనబరిచారు. ఇటీవల పారిస్ ఒలింపిక్స్‌లో పతకాలు సాధించిన విజేతలను ఉద్దేశించి మాట్లాడుతూ భవిష్యత్‌లో దేశంలో ఒలింపిక్స్ నిర్వహిస్తామని ప్రకటించారు. దీనికి మరింత బలం చేకూరుస్తూ ఐవోఏ తమ అంగీకారాన్ని లేఖ ద్వారా తెలిపింది. అయితే ఐవోసీకి ఎన్నికలు జరిగే వరకు దీనిపై స్పష్టత వచ్చే అవకాశం లేదు. దీనికి తోడు ఆతిథ్య హక్కుల కోసం భారత్ సహా సౌదీ అరేబియా, ఖతార్, టర్కీ వంటి దేశాలు పోటీలో ఉన్నాయి. దీంతో వీటి నుంచి భారత్‌కు గట్టి పోటీ ఎదురయ్యే అవకాశాలు బాగా కనిపిస్తున్నాయి. బిడ్డింగ్ సుదీర్ఘ ప్రక్రియ: ఒలింపిక్స్ ఆతిథ్య హక్కుల బిడ్డింగ్ అనేది సుదీర్ఘ ప్రక్రియ. ఇందులో భాగంగా లెటర్ ఆఫ్ ఇంటెంట్ కింద భారత్ తొలి అడుగు వేసింది. ఇప్పటి దాకా అనధికారికంగా ఐవోసీతో చర్చలు జరిపిన ఐవోఏ తాజాగా ఆతిథ్య హోదాలో పోటీ పడనుంది. అయితే దీని వెనుక దాదాపు రెండేండ్ల పాటు ప్రక్రియ కొనసాగనుంది. ఆతిథ్యం కోసం పోటీపడే దేశంలో సామాజిక, ఆర్థిక పరిస్థితులను తొలుత అంచనా వేస్తారు. మానవ హక్కులపై కూడా అధ్యాయనం చేస్తారు. తదనంతరం ఈ ప్రక్రియ 'టార్గెటెడ్ డైలాగ్'కు చేరుకుంటుంది. ఆ తర్వాత ఆతిథ్య హక్కుల కోసం ప్రయత్నిస్తున్న దేశాలు నిర్దిష్టమైన రీతిలో బిడ్డింగ్ దాఖలు చేయాల్సి ఉంటుంది. ఫ్యూచర్ హోస్ట్ కమిటీ అంచనా వేస్తుంది. ఆఖరికి ఐవోసీ సభ్యుల రహస్య ఓటింగ్ ప్రక్రియతో ఆతిథ్య దేశాన్ని ఎన్నుకుంటారు. ఒకవేళ భారత్‌కు 2036 ఒలింపిక్స్ ఆతిథ్య హక్కులు దక్కితే అహ్మదాబాద్‌లో జరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. దేశంలోని మిగతా నగరాలతో పోలిస్తే అహ్మదాబాద్ ముందువరుసలో ఉంది. భారత్ చివరిసారి 2010లో కామన్వెల్త్ గేమ్స్ ఆతిథ్యమివ్వగా.. ప్రస్తుత ఐవోసీ చీఫ్ థామస్ బాచ్ భారత్‌కు మద్దతుగా నిలుస్తున్నారు.



## అల్లు అర్జున్‌పై కేసును కొట్టేసిన హై కోర్టు

హీరో అల్లు అర్జున్ పిటిషన్ పై నేడు తీర్పు వెలువడింది. అల్లు అర్జున్ పై ఉన్న కేసును కోర్టు కొట్టేసింది. ఎన్నికల నియమావళి ఉల్లంఘించారని నంద్యాల పోలీసులు నమోదు చేసిన కేసు కొట్టి వెయ్యాలనీ సినీ హీరో అల్లు అర్జున్ పిటిషన్ దాఖలు చేశారు. ఆయనతో పాటు మాజీఎమ్మెల్యే శిల్పా రవి చంద్ర కిషోర్ రెడ్డి దాఖలు చేసిన పిటిషన్ హై కోర్టు నేడు తీర్పు ఇచ్చింది. అల్లు అర్జున్ పై ఉన్న కేసును హై కోర్టు కొట్టేసింది. అంతకు ముందు ఎఫ్ ఐ ఆర్ అధారంగా తదుపరి చర్యలు నిలుపుదల చేస్తూ ఆదేశాలు ఇచ్చిన హై కోర్టు.. ఇప్పుడు కేసును కొట్టివేసింది. ఏపీ ఎన్నికల సమయంలో నంద్యాల వెళ్లిన అల్లు అర్జున్ అల్లు అర్జున్‌ను చూసేందుకు భారీగా తరలివచ్చిన అభిమానులు అనుమతి లేకుండా భారీగా జనసమీకరణ చేశారంటూ అల్లు అర్జున్‌పై ఫిర్యాదు సెక్షన్ 144, పోలీస్ యాక్టు 30 ఉల్లంఘించారని కంప్లైంట్ రావడంతో కేసు కేసును క్వాష్ చేయాలని హైకోర్టును ఆశ్రయించిన అల్లు అర్జున్.



## 'వేణు స్వామిని అందుకే కలిశాను'.. అసలు విషయం చెప్పేసిన అనన్య నాగళ్ల

పొట్టేల్ కు ముందు తంత్రం అనే ఓ హారర్ సినిమాలో నటించింది అనన్య. క్షుద్ర పూజల నేపథ్యంలో తెరకెక్కిన ఈ మూవీ కూడా ఆడియెన్స్ ను బాగానే ఆకట్టుకుంది. ఈ సినిమా రిలీజ్ సందర్భంలో అనన్య ప్రముఖ జ్యోతిష్యుడు వేణు స్వామిని కలవడం చర్చనీయాంశంగా మారింది. వీరి ఫొటోలు కూడా నెట్టింట బాగా వైరలయ్యాయి. తాజాగా ఈ విషయంపై స్పందించింది అనన్య. వేణు స్వామిని కలవడానికి గల కారణాలను పంచుకుంది.కాగా గతంలో డింపుల్ హయాతి, నేషనల్ క్రష్ రష్మిక, నిధి ఆగర్వాల్, బిగ్‌బాస్ ఇనయ సుల్తానా, అషూ రెడ్డి తదితర హీరోయిన్లు వేణు స్వామితో పూజలు చేయించుకున్నారు.

## నడుమందాలతో మీనాక్షి



ప్రస్తుతం టాలీవుడ్ ఇండస్ట్రీలో వరుస హిట్స్ అందుకుంటూ ఫుల్ జోష్ మీదుంది ఈ హీరోయిన్. ఇన్నాళ్లు ఆడపాదడపా చిత్రాలతో అలరించిన ఈ ముద్దుగుమ్మకు ఇప్పుడు భారీ బడ్జెట్ చిత్రాల అవకాశాలు క్యూ కట్టాయి. ప్రస్తుతం చేతినిండా సినిమాలతో క్షణం తీరిక లేకుండా గడిపేస్తుంది. ఇంతకీ ఆ వయ్యారి మరెవరో కాదు.. హీరోయిన్ మీనాక్షి చౌదరి.ఇచ్చట వాహనములు నిలుపరాదు సినిమాతో తెలుగు తెరకు పరిచయమైన ఈ వయ్యారి.. ఆ తర్వాత చిన్న చిన్న సినిమాల్లో నటించింది. అడివి శేష్ సరసన హిట్ 2 చిత్రంతో సూపర్ హిట్ అందుకున్న ఈ బ్యూటీకి.. ఆ వెంటనే మహేష్ బాబు సరసన గుంటూరు కారం మూవీలో ఛాన్స్ వచ్చింది.ఇక ఇప్పుడు లక్కీ భాస్కర్ సినిమాతో మరో హిట్టు అందుకుంది మీనాక్షి. డైరెక్టర్ వెంకీ అట్లూరి దర్శకత్వంలో దుల్కర్ సల్మాన్ హీరోగా నటించిన ఈ సినిమా ప్రస్తుతం థియేటర్లలో దూసుకుపోతుంది. ఈ సినిమాలో దుల్కర్ భార్యగా నటించి ప్రశంసలు అందుకుంది మీనాక్షి.

## టీటీడే చైర్మన్‌గా బీఆర్ నాయుడు ప్రమాణ స్వీకారం

టీటీడీ పాలక మండలి 54వ చైర్మన్‌గా బీఆర్ నాయుడు బుధవారం ప్రమాణ స్వీకారం చేశారు. బీఆర్ నాయుడు, 16 మంది పాలక మండలి సభ్యులతో ఈవో శ్యామలరావు ప్రమాణం చేయించారు. అనంతరం వారంతా శ్రీవారిని దర్శించుకున్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో టీటీడే అధికారులు స్వామి వారి చిత్రపటం, తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం పండితులు వేద ఆశీర్వచనం చేశారు.కాగా, కూటమి ప్రభుత్వం టీటీడీ బోర్డు సభ్యుల జాబితాను వారం రోజుల క్రితం ప్రకటించిన విషయం తెలిసిందే. చైర్మన్‌తో సహా మొత్తం 25 మంది సభ్యులతో పాటు మరో నలుగురు అధికారులను ఎక్స్‌అఫిషియో సభ్యులుగా నియమించింది. బీఆర్ నాయుడు మంగళవారం రాత్రి తిరుమలకు చేరుకున్నారు. చైర్మన్‌గా రాక సందర్భంగా ఆలయ అధికారులు స్వాగతం పలికారు. టీటీడీ పాలక మండలిలో ఏపీకి చెందిన ముగ్గురు ఎమ్మెల్యేలకు చోటు కల్పించారు. తెలంగాణలో వివిధ రంగాలకు చెందిన ఐదుగురికి, కర్ణాటకకు చెందిన ముగ్గురిని,



తమిళనాడుకు చెందిన ఇద్దరిని నియమించారు. గుజరాత్, మహారాష్ట్ర నుంచి ఒక్కొక్కరికి చోటు కల్పించారు. జ్యోతుల నెహ్రూ, వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, కోటేశ్వరావు, మల్లెల రాజశేఖర్ గౌడ్, కృష్ణమూర్తి, ఎంఎస్ రాజు, పనబాక లక్ష్మి , నర్సిరెడ్డి, సాంబశివరావు, నన్నపనేని సదాశివరావు, జంగా కృష్ణమూర్తి, ఆర్ఎన్ దర్శన్, జస్టిస్ హెచ్‌ఎల్ దత్ , శాంతరామ్ , రామ్మూర్తి , తమ్మిశెట్టి జానకీదేవి, బి. మహేందర్ రెడ్డి, అనుగోలు రంగశ్రీ, సుచిత్ర ఎల్లా, బూరగపు ఆనందసాయి, నరేశ్‌కుమార్, డాక్టర్ అదిత్ దేశాయ్, సౌరబ్ హెచ్. బోరా,బీజేపీ నాయకుడు భానుప్రకాశ్ రెడ్డిలను సభ్యులుగా నియమించారు.

## ఆమె ఆడ కాదు మగ!



అల్జీరియా స్టార్ బాక్సర్ ఇమానె కెలిఫ్ మరోసారి వివాదాస్పదమైంది. ఇటీవల ముగిసిన పారిస్ ఒలింపిక్స్‌లో పసిడి పతకంతో మెరిసిన కెలిఫ్ లింగ నిర్ధారణపై సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. లింగ నిర్ధారణపై మెడికల్ రిపోర్ట్‌లు సోషల్‌మీడియాలో లీక్ కావడంతో క్రీడా వర్గాలు ఒక్కసారిగా షాక్‌కు గురయ్యాయి. పారిస్‌లోని క్రెమ్లిన్ దవాఖాన నివేదిక ప్రకారం ఆమె శరీరంలో పురుష లక్షణాలైన ఎక్స్, వై క్రోమోజోమ్‌లు ఉన్నట్లు తేలింది. దీనికి తోడు ఎమ్ఆర్ఐ రిపోర్ట్‌లో చిన్నసైజ్‌లో పురుషాంగం ఉన్నట్లు బయటపడింది. అయితే దీనిపై ఇంకా అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. సోషల్‌మీడియాలో రిపోర్టులపై పలువురు ఇమానెపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడుతున్నారు. తన పవర్‌ఫుల్ పంచ్‌లతో ప్రత్యర్థులను చిత్తుచేసిన ఇమానె కెలిఫ్‌కు కొందరు మద్దతుగా నిలిస్తే.. మరికొందరు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నారు.

## రక్షణ మంత్రిని తొలగించిన నెతన్యాహు

గాజాతో యుద్ధం వేళ ఇజ్రాయెల్ పీఎం నెతన్యాహు అనూహ్య నిర్ణయం తీసుకున్నారు. రక్షణ మంత్రి యోవ్ గాలంట్‌ను తొలగించారు. 'కొన్ని నెలలుగా విశ్వాసం సన్నగిల్లుతోంది. అందుకే ఈ నిర్ణయం తీసుకున్నా' అని ఆయన ప్రకటించారు. గాలంట్ స్థానంలో ఫారిన్ మినిస్టర్ ఇజ్రాయెల్ కాజ్‌ను నియమించారు. ఎఫ్‌ఎంగా గిడోన్ సార్ బాధ్యతలు చేపట్టారు. గాజా యుద్ధం మొదలైనప్పటి నుంచే నెతన్యాహు, గాలంట్ మధ్య విభేదాలు తలెత్తినట్లు తెలుస్తోంది.